

RNI: APTEL/2010/36742

న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువత యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | శుక్రవారం 1, మే 2026 | సంపుటి :16 సంచిక :37 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



## 14 ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసు.. కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు

ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసుకు సంబంధించి భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా అబార్షన్ చేసుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రానికి సూచించింది. 14 ఏళ్ల బాలికకు సంబంధించి 30 వారాల గర్భవిచ్ఛిత్తికి ఇటీవల సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది.

2



## ఉస్మానియాలో అరుదైన సర్జరీ.. వైద్య బృందానికి మంత్రి దామోదర్ ప్రశంసలు..

ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో అరుదైన లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగింది. గ్లైకోజెన్ స్టోరేజ్ సమస్యతో బాధపడుతున్న 18 నెలల చిన్నారికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను ఉస్మానియా వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. 10 కిలోల బరువున్న బాలుడికి లివర్ మార్పిడి చేశారు. తండ్రి లివర్ నుంచి కొంత భాగాన్ని సేకరించి చిన్నారికి అమర్చారు.

2


2

## పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలి: డీజీపీ శివధర్ రెడ్డి

32 ఏళ్ల పోలీస్ జీవితంలో ఎన్నో సమస్యలు, ఆనందం, అనుభవాలు, జ్ఞాపకాలతో ప్రయాణం చేశానని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తనను వెన్ను తట్టి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు.

# అతి త్వరలో కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం..

- అది వారిని తీవ్రంగా భయపెడుతుంది
- దాంతో వారికి గుండెపోటు కూడా రావొచ్చు'
- అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్..



వార్త 2లో

అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇరాన్ శాంతి ప్రతిపాదనను తిరస్కరించడం వల్ల పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. నౌకా దిగ్బంధనాన్ని ఉపసంహరించుకునేది లేదని ట్రంప్ తేల్చి చెప్పడంతో ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో అమెరికాను ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ హెచ్చరించారు. 'అతి త్వరలోనే శత్రువులపై కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం. అది వారిని తీవ్రంగా భయపెడుతుంది. అది వారి పక్కనే ఉంది. దాంతో వారికి గుండెపోటు కూడా రావొచ్చు' అని ఇరానీ పేర్కొన్నారు. అయితే ఆ సరికొత్త ఆయుధం ఏంటనేది మాత్రం ఆయన వెల్లడించలేదు.



## పుతిన్ ఆఫర్‌ను తిరస్కరించిన ట్రంప్..

### 90 నిమిషాలు మాట్లాడుకున్న నేతలు..

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, ఉక్రెయిన్ యుద్ధం మొదలైన అంశాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. ఈ ఇరువురూ దాదాపు 90 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ గురించి రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ సహాయకుడు యూరీ ఉషాకోవ్ వెల్లడించారు. ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్చలకు దిగితే అత్యంత ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని డొనాల్డ్ ట్రంప్‌ను పుతిన్ హెచ్చరించారని ఉషాకోవ్ పేర్కొన్నారు. అలాగే ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం పొడిగింపు నిర్ణయాన్ని పుతిన్ స్వాగతించారన్నారు.

వార్త 2లో

## పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త: సీతక్క



పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. దత్తత కావాలనుకున్న వారు ఐసీడీసీని సంప్రదించాలని సూచించారు. ఈరోజు (శుక్రవారం) కాచిగూడ బస్ టెర్మినల్‌లో అమ్మఒడి తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని, కాచిగూడ రైల్వేస్టేషన్‌లో పిల్లల దత్తత కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు.

వార్త 2లో

## కవిత పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'కు ఈసీ ఆమోదముద్ర




టీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. టీఆర్ఎస్ పేరును కల్వకుంట్ల కవితకు అధికారికంగా ప్రకటిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈనెల 25న మేడ్చల్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో టీఆర్ఎస్ పార్టీ పేరును కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఎన్నికల సంఘం ఆమోదించింది.

వార్త 2లో


2

### ప్రభుత్వ వైఖరి రైతాంగానికి వ్యతిరేకంగా ఉంది: రాంచందర్ రావు

## వి.హనుమంతరావుకి కీలక పదవి ఇచ్చిన ప్రభుత్వం

హైదరాబాద్:

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. బిసి సంక్షేమ శాఖకు మంత్రి హోదాలో విహెచ్‌నె సలహాదారుగా నియమిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు డిజిపిగా ఈ రోజు పదవీ విరమణ చేయనున్న బత్తుల శివధర్ రెడ్డిని ప్రభుత్వం భద్రతా సలహాదారుగా నిమయమించింది.



## అమెరికాలో విషాదం.. గుండెపోటుతో తెలుగు టెకీ మృతి

అమెరికాలో విషాదం చోటు చేసుకుంది. ఫ్లోరిడాలో పని చేస్తున్న సురేష్ కుమార్ (41) అనే తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. ఛాతీనొప్పితో బాధపడుతున్న సురేష్‌ను ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటు కారణంగానే సురేష్ మరణించినట్లు తెలుస్తోంది. సురేష్‌కు భార్య, ఇద్దరు కుమారులున్నారు. వీరిలో ఏడేళ్ల అబ్బాయికి ప్రత్యేక వైద్య సేవలు అవసరం. మృతదేహాన్ని ఇండియాకు తరలించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం అతడి మిత్రులు, సన్నిహితులు ఆన్‌లైన్‌లో ఫండ్ రైజింగ్ చేపట్టారు.

# అతి త్వరలో కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం..

## అది వారిని తీవ్రంగా భయపెడుతుంది దాంతో వారికి గుండెపోటు కూడా రావొచ్చు' అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్..

హైద్రాబాద్ న్యూస్‌వార్ ప్రతినిధి




అమెరికా–ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇరాన్ శాంతి ప్రతిపాదనను తిరస్కరించడం వల్ల పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. నౌకా దిగ్బంధనాన్ని ఉపసంహరించుకునేది లేదని ట్రంప్ తేల్చి చెప్పడంతో ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో అమెరికాను ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ హెచ్చరించారు. 'అతి త్వరలోనే శత్రువులపై కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం. అది వారిని తీవ్రంగా భయపెడుతుంది. అది వారి పక్కనే ఉంది. దాంతో వారికి గుండెపోటు కూడా రావొచ్చు' అని ఇరానీ పేర్కొన్నారు. అయితే ఆ సరికొత్త ఆయుధం ఏంటనేది మాత్రం ఆయన వెల్లడించలేదు. అమెరికాకు చెందిన విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌పై తమ దళాలు ఏడు క్షిపణులతో విరచుకుపడ్డాయని, దీంతో అది కొన్ని రోజుల పాటు కార్యకలాపాలు నిర్వహించలేకపోయిందని తెలిపారు. నౌకా దిగ్బంధనాన్ని కొనసాగించి, ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడి పెంచి శాంతి చర్చలకు తీసుకురావాలనే అమెరికా ప్రణాళిక ఫలించదని ఇరానీ అభిప్రాయపడ్డారు. అమెరికా దిగ్బంధనం కొనసాగుతున్నప్పటికీ కొన్ని నౌకలు తమ పోర్టుల నుంచి వెళుతున్నాయని, మరికొన్ని గమ్య స్థానాలకు కూడా సురక్షితంగా చేరుకుంటున్నాయని పేర్కొన్నారు.

## పుతిన్ ఆఫర్‌ను తిరస్కరించిన ట్రంప్..

### 90 నిమిషాలు మాట్లాడుకున్న నేతలు..



హైద్రాబాద్ న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, ఉక్రెయిన్ యుద్ధం మొదలైన అంశాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. ఈ ఇరువురూ దాదాపు 90 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ గురించి రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ సహాయకుడు యూరీ ఉషాకోవ్ వెల్లడించారు. ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్యలకు దిగితే అత్యంత ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని డొనాల్డ్ ట్రంప్‌ను పుతిన్ హెచ్చరించారని ఉషాకోవ్ పేర్కొన్నారు. అలాగే ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం పొడిగింపు నిర్ణయాన్ని పుతిన్ స్వాగతించారన్నారు. ఇరాన్‌తో ఉద్రిక్తతలను ముగించేందుకు అవసరమయ్యే దౌత్య ప్రయత్నాలకు రష్యా సిద్ధంగా ఉందని ట్రంప్‌నకు పుతిన్ చెప్పారని తెలిపారు. అలాగే ఉక్రెయిన్ యుద్ధం గురించి కూడా ఇరు దేశాల నేతలు మాట్లాడుకున్నట్టు పేర్కొన్నారు. కాగా, ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియం నిల్వల గురించి పుతిన్ తనతో మాట్లాడినట్టు ట్రంప్ వెల్లడించారు . ఇరాన్ వద్ద ఉన్న అణు నిల్వల విషయంలో సహాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే వాటిని రష్యాకు తరలిస్తామని తనతో పుతిన్ చెప్పారని ట్రంప్ తెలిపారు. అయితే, 'మీరు నాకు సహాయం చేసే ముందు, ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడంపై దృష్టి పెట్టండి' అని తాను బదులిచ్చినట్టు ట్రంప్ పేర్కొన్నారు. అలాగే ఉక్రెయిన్‌తో కొద్ది రోజుల పాటు కాల్పుల విరమణను పుతిన్ సూచించారని, దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడవచ్చని ట్రంప్ పేర్కొన్నారు.

## 14 ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసు.. కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసుకు సంబంధించి భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా అబార్షన్ చేసుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రానికి సూచించింది. 14 ఏళ్ల బాలికకు సంబంధించి 30 వారాల గర్భవిచ్ఛిత్తికి ఇటీవల సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయంపై ఎయిమ్స్ వైద్యులు సుప్రీంకోర్టులో 'క్యూరేటివ్ పిటిషన్' దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది.గర్భం దాల్చిన ఈ దశలో(30 వారాలు) గర్భవిచ్ఛిత్తి చేస్తే.. భవిష్యత్తులో బాలిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఎయిమ్స్ తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. కోర్టు స్పందిస్తూ.. వైద్యుల సూచనల నేపథ్యంలో.. తుది నిర్ణయాన్ని బాధితురా లు, ఆమె తల్లిదండ్రులకే వదిలేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా దానిని తొలగించుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రానికి సూచించింది.

## పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త: మంత్రి సీతక్క

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. దత్తత కావాలనుకున్న వారు ఐసీడీసీని సంప్రదించాలని సూచించారు. ఈరోజు (శుక్రవారం) కాచిగూడ బస్ టెర్మినల్‌లో అమ్మఒడి తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని, కాచిగూడ రైల్వేస్టేషన్‌లో పిల్లల దత్తత కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. సమ్మక్క – సారలమ్మ జాతరలో పిల్లల తల్లులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో, జన సమూహ ప్రాంతాల్లో, బస్సు టెర్మినల్, రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలో తల్లిపాల ఫీడింగ్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక, శిశు, సంక్షేమ శాఖ అధికారులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## ఉస్మానియాలో అరుదైన సర్జరీ.. వైద్య బృందానికి మంత్రి దామోదర్ ప్రశంసలు..

హైదరాబాద్,

ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో అరుదైన లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగింది. గ్లైకోజెన్ స్టోరేజ్ సమస్యతో బాధపడుతున్న 18 నెలల చిన్నారికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను ఉస్మానియా వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. 10 కిలోల బరువున్న బాలుడికి లివర్ మార్పిడి చేశారు. తండ్రి లివర్ నుంచి కొంత భాగాన్ని సేకరించి చిన్నారికి అమర్చారు. 14 గంటల పాటు క్లిష్ట శస్త్రచికిత్స కొనసాగింది.ఆరోగ్యశ్రీ పథకం కింద పూర్తిగా ఉచితంగా డాక్టర్లు చికిత్స అందజేశారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. దేశంలో ప్రభుత్వ రంగంలో ఇలాంటి శస్త్రచికిత్సలు అత్యంత అరుదని డాక్టర్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఉస్మానియా వైద్యుల బృందాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు.



## కవిత పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'కు ఈసీ ఆమోదముద్ర

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

టీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. టీఆర్ఎస్ పేరును కల్వకుంట్ల కవితకు అధికారికంగా ప్రకటిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈనెల 25న మేడ్చల్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో టీఆర్ఎస్ పార్టీ పేరును కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఎన్నికల సంఘం ఆమోదించింది. ఈ మేరకు ఈరోజు(గురువారం) బంజారాహిల్స్‌లోని కవిత నివాసానికి వెళ్లిన ఎన్నికల అధికారులు.. పార్టీకి అనుమతి ఇస్తూ లేఖను అందజేశారు.తన కొత్త పార్టీ పేరు టీఆర్ఎస్ అంటూ కవిత ప్రకటించడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యంగా.. టీఆర్ఎస్ పేరును కవిత పార్టీకి ఇవ్వొద్దంటూ కొంతమంది బీఆర్ఎస్ నేతలు ఈసీకి లేఖలు రాశారు. అయినప్పటికీ కవిత పార్టీ పేరును 'తెలంగాణ రక్షణ సేన'గా ఎన్నికల సంఘం అధికారికంగా గుర్తించింది.

## పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలి: డీజీపీ శివధర్ రెడ్డి

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

32 ఏళ్ల పోలీస్ జీవితంలో ఎన్నో సమస్యలు, ఆనందం, అనుభవాలు, జ్ఞాపకాలతో ప్రయాణం చేశానని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తనను వెన్ను తట్టి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు. గతం కంటే ఇప్పుడున్న పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ నడిపించామని తెలిపారు. భవిష్యత్తుకు అనుగుణంగా పోలీస్ శాఖను సిద్ధం చేశామని చెప్పారు.'నా స్వరాష్ట్రానికి నన్ను డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. సీఎం ఎన్నో కీలక బాధ్యతలు అప్పగించారు. నేను ఈ స్థాయికి రాడానికి కారణమైన నా గురువులకు ధన్యవాదాలు. యంగ్ పోలీస్ వల్ల పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి. పోలీస్ పవర్ అంటే గౌరవంగా జీవించడం. సమష్టి కృషి వల్లే ఈ స్థాయిలో ఉన్నాను. నా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు. మంచి ఛాలెంజింగ్ అధికారి రాబోతున్నారు.. రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్‌కు అభినందనలు' అని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైఖరి రైతాంగానికి వ్యతిరేకంగా ఉంది: రాంచందర్ రావు



హైదరాబాద్:

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమయిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు కన్నీరు పెడుతున్నారని అన్నారు. యాదాద్రి జిల్లాలో హన్మాపూర్ లో టిబిజెపి చీఫ్ రాంచందర్ రావు ధాన్యం సేకరణ కేంద్రం పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వ వైఖరి రైతాంగానికి వ్యతిరేకంగా ఉందని, మిల్లర్లు, దళారులు కుమ్మక్కయ్యారని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వల్ల సమస్యలు ఎదురౌతున్నాయని మండిపడ్డారు. రైతులతో రాజకీయమా? అని ప్రశ్నించారు. మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని, ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని రాంచందర్ రావు కోరారు.

## కాంగ్రెస్ దౌర్జన్యాలను తెలంగాణ ప్రజలు గమనించారు: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రాజకీయ నాయకుల పేర్లు ఇరికించాలని చూస్తున్నారని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి అక్రమ ఆదేశాలను పోలీస్ అధికారులు పాటించవద్దు అని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ ఎస్ఐబి చీఫ్ టి.ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టులో ఊరట కలిగించందని, కోట్లు ఖర్చు పెట్టి బెయిల్ అడ్డుకోవాలని చూసినా..ప్రభాకర్ రావుకు ఉపశమనం లభించిందని, ఓ కరుడుగట్టిన నేరస్తుడిలాగా 18 రోజులు ఆయన్ని టార్చర్ చేశారని విమర్శించారు. పోలీస్ స్టేషన్ లో నేల మీద పడుకోబెట్టి వేధించారని మాజీ సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పేర్లు ఛార్జిషీటులో పెట్టాలని కుట్ర జరుగుతోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. సంధ్యా శ్రీధర్ రావు అనే వ్యక్తి మీద 26 క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఢిల్లీ ఎయిర్ పోర్టులో అతడిని నిర్బంధించారని ధ్వజమెత్తారు. ఎక్కడ భూమి కనబడితే అక్కడ సంధ్యా శ్రీధర్ రావు వాలిపోతాడని, అతడితో బలవంతంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ పేరు చెప్పించారని అన్నారు. ఈ కేసులో సీనియర్ జర్నలిస్టును కూడా ఇరికించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ వస్తుందని, అక్రమ కేసు బనాయించి 45 రోజులు జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్ రావు పేరు చెప్పాలని ఆయనను పోలీసులు బెదిరిస్తున్నారని, కాంగ్రెస్ దౌర్జన్యాలను తెలంగాణ ప్రజలు గమనించారని అన్నారు. తెలంగాణ ప్రదాత కెసిఆర్ ను ఆయన స్వగృహంలో విచారించకుండా..నందినగర్ ఇంటి గోడలకు నోటీసులు అంటించారని మండిపడ్డారు. తెలంగాణ కోసం నిద్రాహారాలు మాని, ఎందరో మేధావులతో చర్చలు జరిపిన ఇంట్లో కెసిఆర్ ను పోలీసులు విచారించారని చెప్పారు. కెటిఆర్, హరీష్ రావులను కూడా అదే పద్ధతిలో విచారణ చేశారని, ట్యాపింగ్ అనేది పోలీసు శాఖలో ఒక చిన్న డిపార్టుమెంట్ చేసే వ్యవహారమని పేర్కొన్నారు.

## నల్గొండలో.. కారు బీభత్సం



హైదరాబాద్:

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో అద్దంకి– నార్కట్ పల్లి రహదారిపై కారు బీభత్సం సృష్టించింది. కారు అదుపు తప్పి పక్కనుంచి వస్తున్న బైక్ పైన ఉన్న వ్యక్తిను, ఎదురుగా ఇద్దరు వ్యక్తులను ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా..మరో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎపి: టెన్త్ ఫలితాల్లో బాలికలదే హవా

అమరావతి:

ఎపిలో పదోతరగతి ఫలితాలు విడుదలయ్యాయి. మంత్రి లోకేష్ పదోతరగతి ఫలితాలు విడుదల చేశారు. పదోతరగతి ఫలితాల్లో 85.25 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికల ఉత్తీర్ణత శాతం 87.90, బాలురు ఉత్తీర్ణత 82.68. ప్రభుత్వ పాఠశాలల్లో 78.39 శాతం ఉత్తీర్ణత, గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో 72.8 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2,161 పాఠశాలల్లో వంద శాతం, 16 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత. పదో తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా 96.07 శాతం, చివరి స్థానంలో అల్లూరి జిల్లా 57.12 శాతం, రెసిడెన్సియల్ పాఠశాలల్లో ఈ సారి అత్యధికంగా 96.04 శాతం ఉత్తీర్ణత సాధించారు.

న్యూస్ వార్ వార్తా పత్రిక

**సంపాదకీయం...**

# ఇంధన సంక్షోభం.. ఏదీ ప్రత్యామ్నాయం?

**అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధమేఘాల కారణంగా నేడు మన దేశం నూటికి 80 శాతం ముడి చమురు, 56 శాతం సహజ వాయువును విదేశాలపై ఆధారపడి దిగుమతి చేసుకుంటున్న మూలంగా వీటి సరఫరాలకి తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. దేశ ఆర్థిక ప్రగతికి కీలకమైన ఇంధన రంగాలు ఇలా విదేశాలపై ఎక్కువగా ఆధారపడటం ఎంతటి విపరిణామాలకి దారి తీస్తుందో 199091 లో కువైట్ ఇరాక్ యుద్ధంవల్ల మనకి కొంత బోధపడింది. అయినా మన దేశ పాలకులు తగిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవటంలో అలసత్వం వహిస్తూ ఉన్నారు. దీని మూలంగా నేడు దేశంలో అధిక జనాభా పెరుగుదల మరింత ఇంధన వనరుల అవసరత పెరగటంతో ఈ అమెరికా ఇరాన్ యుద్ధం మూలంగా మన దేశం ఇంధన సంక్షోభంలో నుండి ఇంధన విపత్తులోకి నెట్టివేయబడుతోంది. మన దేశంలో ఎల్పిజి గ్యాస్ ఉత్పత్తి 2014 15 లో 9.8 మిలియన్ టన్నుల ఉంటే అదే వినియోగం 18 మిలియన్ టన్నులు. ఇక 202021 లో ఉత్పత్తి 12.8 మిలియన్ టన్నులకి పెరిగింది. అదే వినియోగం 27.6 మిలియన్ టన్నులకి చేరింది. నేడు 202425 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి 13 మిలియన్ టన్నులు ఉంటే వినియోగమేమో ఏకంగా 31.2 మిలియన్ టన్నులుగా నమోదైంది. ఇలా మన దేశంలో సహజ వాయువు నిల్వలు తక్కువగా ఉన్నందున దేశీయ స్వయం ఉత్పత్తి తక్కువగా ఉంటుంది.**

మరి అవసరాలేమో గృహ, వాణిజ్య అవసరాలకి కిరోసిన్, కట్టెలు, పిడకలు వినియోగం తగ్గుతూ స్వచ్ఛ ఇంధనంగా సులువుగా ఆహార పదార్థాలు తయారీకి అనువుగా ఉన్న ఎల్పిజి గ్యాస్‌ని ప్రభుత్వాలే రాయితీలు, సబ్సిడీలు ఇస్తూ ప్రోత్సహించాయి. తదనుగుణంగా ఎల్పిజి వినియోగం పెరగటంతో విదేశాలపై ఆధారపడి పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకోవాల్సిన వస్తోంది. 'ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ సస్టయినబుల్ డెవలప్‌మెంట్' 2026 ఫిబ్రవరిలో ఇచ్చిన నివేదిక ప్రకారం 2012 13 లో 5.8 మిలియన్ టన్నుల ఎల్పిజిని మనం దిగుమతి చేసుకుంటే, 2018 19లో 13.5 కి పెరిగి, 202425 లో 20.7 మిలియన్ టన్నుల ఎల్పిజి దిగుమతికి పెరిగింది. దీని వల్ల మన దేశంలో 2024 25లో ఒక లక్ష 12వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం (ఫోరెక్స్)ని కోల్పోయింది. ఇలా ప్రతి ఏటా ఎల్పిజి ధరల పెరుగుదల మూలంగా దేశం 80 వేల కోట్ల నుంచి ఒక లక్ష కోట్లని గ్యాస్ ఎగుమతి దేశాలైన ఖతార్, యుఎఇ, రష్యా, సౌదీ అరేబియా, కువైట్, ఒమన్ దేశాలకు చెల్లించాల్సి వస్తోంది. దేశంలో ఎల్పిజి సిలిండర్లు గృహ కనెక్షన్స్ 14.52 కోట్లు ఉంటే, 202425 నాటికి 33 కోట్లకి చేరాయి. దీనిని ప్రధాన కారణం 2016 మే నెల 1వ తేదీన భారత ప్రధానమంత్రి దారిద్ర్యరేఖకి దిగువనున్న మహిళలకు ఉచితంగా ఎల్పిజి సిలిండర్స్ కనెక్షన్ పథకాన్ని ప్రారంభించడమే. (ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పిఎంయువై) పథకం ద్వారా 2016 నుండి 2026 10 కోట్ల (కొత్త కనెక్షన్స్ చేరి మొత్తంగా దేశంలో నేడు 33 కోట్ల ఎల్పిజి సిలిండర్స్ కనెక్షన్స్ నమోదయ్యాయి. 216 బాట్లింగ్ ప్లాంట్స్, 25 వేల అధీకృత డిస్ట్రిబూషన్ సెంటర్స్ కలిగి విపత్కర పరిస్థితుల్లో కేవలం 18 రోజులకే సరిపడ నిల్వలు ఉన్నాయి. భారత్‌కి ఖతార్‌తో సహజ వాయువు సరఫరా కోసం దీర్ఘకలిక ఒప్పందం ఉంది. ఇక యుఎఇ దేశం భారత్‌కి నాలుగవ అతి పెద్ద ముడిచమురు ఎగుమతిదారు, పైగా రెండో అతి పెద్ద ఎల్పిజి సరఫరాదారు కూడా. అందుకే అమెరికా కాల్పుల విరమణ సమయంలో హుటాహుటిన మన దేశ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ యుఎఇకి వెళ్లారు. మన దేశ పెట్రోలియం, సహజ వాయువు కేంద్ర మంత్రి హర్దీప్ సంగ్ ఖతార్‌కి వెళ్లి దేశ ఇంధన భద్రతతోపాటు, మన ప్రవాస భారతీయులు, కార్మికుల భద్రత సంక్షేమం తదితర అంశాలపై చర్చలు జరిపి రావడం ప్రాముఖ్యత సంతరించుకుంది. పశ్చిమాసియాలో శాంతి ప్రక్రియకి భారత్‌తోపాటు జపాన్, సౌత్‌కొరియా దేశాలు కీలక పాతర పోషించాలని ప్రయత్నాలు ముమ్మరం చేయటంతో మన దేశ ఇంధన భద్రతకి భరోసా కల్పిస్తున్నట్లుగా వాతావరణం కనిపిస్తున్నది. అయితే శాశ్వత పరిష్కారానికి, స్వావలంబనకి ప్రత్యామ్నాయాలు మెరుగుపర్చాల్సి ఉంది. (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ) వారు మన దేశంలో బొగ్గు నిల్వలు అపారంగానే ఉన్నందున కోల్ గ్యాసిఫికేషన్ ప్రక్రియ ద్వారా డిఎంఇ (డైమిథైల్ ఈథర్)ని ఉత్పత్తి చేసి మనం నిత్యం వినియోగించే ఎల్పిజిలో కలపడం మూలంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని సూచిస్తున్నారు. బిఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్) వారు ఎల్పిజిలో ఈ డైమిథైల్ ఈథర్‌ని 20 శాతం మేర వినియోగిస్తే మంచిదే అని అనుమతించారు కూడా. అంతేగాక దీని వలన ప్రతి ఏటా 6.3 మిలియన్ టన్నుల ఎల్పిజి దిగుమతి భారం తగ్గి మన దేశానికి అమూల్యమైన విదేశీ మారక నిల్వల నిధులు ప్రతియేటా 4.04 అమెరికన్ బిలియన్ డాలర్లు అంటే (34,200 కోట్ల రూపాయలు) ఆదా అవుతాయని అంచనా వేశారు. ఈ గ్యాస్‌ని రెండు పద్ధతుల్లో తయారు చేయవచ్చు. నేరుగా బొగ్గుని ముడి పదార్థంగా వినియోగించే సింగిల్ రియాక్టర్ క్యాటలిటిక్ ప్రాసెస్‌లో డెరెక్ట్‌గా కోల్ గ్యాసిఫికేషన్ ఆధార్ షిన్‌గ్యాస్ నుండి ఈ 'డై మిథైల్ ఈథర్'ని ఉత్పత్తి చేస్తారు. ఇక ఇన్‌డైరెక్ట్ విధానంలో అయితే మొదట షిన్ గ్యాస్ నుండి మిథనాల్ ఆ తరువాత ఈ 'డైమిథైల్ ఈథర్‌ని ఉత్పత్తి చేస్తారు. ఏప్రిల్‌లో తెలిపింది. వంటగ్యాస్ ఉత్పత్తిలో ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధిస్తే, సమగ్ర సుస్థిరాభివృద్ధికి అదో చక్కటి చోదకశక్తి వనరుగా ఉంటుంది. వికసిత్ భారత్ 2047 విజన్ ఈ పథకాన్ని చేర్చాల్సి ఉంది.




# పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు

**ఎంత సీనియర్ అయినా పట్టించుకోను**

**ప్రజలకోసం పాటుపడుతూ..పార్టీ కోసం కష్టపడాల్సిందే**

**దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ టిడిపి**

**పార్టీ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు లోకేశ్ విశేష కృషి**

**సామాన్య మహిళా కార్యకర్తకు పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించాం**

**వచ్చే ఎన్నికల్లో ఇప్పటికన్నా రెట్టింపు ఓట్లు రాబట్టుకునేలా కృషి**

**టిడిపి కార్యవర్గ ప్రమాణస్వీకారంలో**

**చంద్రబాబు పిలుపు**

**అమరావతి,**

తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, రాష్ట్ర పురోగతికి కృషి చేసిన వారికే పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని తెలుగుదేశం అధ్యక్షుడు , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీనియారిటీ ఉంటే పదవులు రావని, సిన్సియార్టీతో పనులు చేసేవారిని ఆదరిస్తామని అన్నారు. తనకు అత్యంత దగ్గర వారైనా కప్పు కాఫీ ఇచ్చి పంపుతానే తప్ప, పార్టీ పదవులు అప్పగించి తప్పు చేయనని స్పష్టం చేశారు. తాను గుడ్డిగా ఎవరికీ బాధ్యతలు అప్పగించనని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేవారినే ప్రోత్సహిస్తానని చంద్రబాబు నాయుడు తేల్చి చెప్పారు. బలమైన కేడర్ కలిగిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. దేశంలో టీడీపీలాగా క్రమశిక్షణ కలిగిన పార్టీ ఎక్కడా లేదని అభిప్రాయపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగాచంద్రబాబు మాట్లాడుతూ..'కార్యకర్తే అధినేత అనే మన సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిద్దాం. లోకేష్ పార్టీలో ప్రక్షాళన తెచ్చి కార్యకర్తలకు బీమా కల్పించారు. ప్రతి పోలింగ్ బూత్‌లోనూ మనం బలపడాలి. వచ్చే ఎన్నికల్లో 2024లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ రావాలి. అన్ని సమీకరణలు చూసి కార్యవర్గాన్ని ఎంపిక చేశాం. సీనియారిటీ, సిన్సియారిటీ, కమిట్‌మెంట్ చూసి పదవులకు ఎంపిక చేశాం. 4 దశాబ్దాలుగా కమిటీలను నియమిస్తున్నాం. కానీ, ఇంతవరకు ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. సీనియర్లను గౌరవిస్తూ కొత్తవారికి అవకాశం ఇచ్చాం. ఒక మండల పార్టీ నేతను పొలిట్ బ్యూరో మెంబర్‌ను చేశాం. సామాన్య కార్యకర్తలకు పార్టీలో పదవులొచ్చాయి' అని అన్నారు. ఒక్క ఓటమితోనే రాజకీయ పార్టీలు చాపచుట్టేస్తున్నాయి. గెలిచినా.. ఓడినా.. సగర్వంగా ఎగిరే జెండా పసుపు జెండా. 44 ఏళ్లలో అనేక సంక్షోభాలు, సవాళ్లను చూశాం. పసుపు జెండా పౌరుషం ఎప్పుడూ తగ్గలేదు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో అధికంగా రావాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తే అధినేత అనేది మన సిద్ధాంతం.. ఆచరణలో చేసి చూపించాం అని చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలే అసలు బలం అని పేర్కొన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మెలేస్తారని, ఎవరికీ తలవంచరని అన్నారు. నూతన కమిటీలను ఎన్నో వడపోతలు, వ్యూహాలతో ఏర్పాటు చేశామని చంద్రబాబు తెలిపారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా విధానంగా మార్చుకున్నామని పేర్కొన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని, మహిళా బిల్లుకు పూర్తిగా మద్దతు ఇచ్చామని చెప్పారు. చదువుకున్న వారికి మంత్రి పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు చంద్రబాబు.. రామ్మోహన్ నాయుడు, శబరి, రాజేష్ వంటి యువ నాయకులను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని, ట్రైనింగ్ క్లాసులు నుంచి కార్యకర్తల సంక్షేమం వరకు సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో లోకేష్ కృషి చేస్తున్నారని చంద్రబాబు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి రావడానికి లోకేష్ కృషే కారణమని పేర్కొన్నారు. ఆయన సామర్థ్యాన్ని గుర్తించి వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించామని చెప్పారు. అది పదవి కాదని, అత్యున్నత బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో టీడీపీ బలం పెరగాలని, 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్లకంటే మరింత ఎక్కువ ఓట్లు సాధించాలని పిలుపునిచ్చారు. గతంలో కార్యకర్తలు ఎదుర్కొన్న కష్టాలు తనకు గుర్తున్నాయని అన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ కేంద్ర సహకారంతో గట్టెక్కిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఒక్కో అడుగు ముందుకు వేస్తూ వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని అన్నారు. నిలిచిపోయిన కేంద్ర పథకాలను పునరుద్ధరించామని, అప్పులను రీషెడ్యూల్ చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని, ప్రజలకు వాట్సాప్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా సెంటర్ సహా పలు ఐటీ సంస్థలను తీసుకువచ్చి విశాఖపట్నాన్ని టెక్ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రత్యర్థి పార్టీపై కూడా చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు.





Image tweeted by @ncbn

అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి నిధులు వస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఫేక్ ప్రచారంతో ప్రజల్లో అనుమానాలు కలిగించడంలో ప్రత్యర్థి పార్టీ ముందుంటుందని విమర్శించారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కుట్రలకు ఇక కాలం చెల్లిందని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ చేస్తున్న విధ్వంసాన్ని అనునిత్యం ప్రజలకు చెప్పాలని అన్నారు. కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదని.. అభివృద్ధి అంటే గిట్టదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకువస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని.. అయినప్పటికీ ప్రభుత్వంపై విశ్వాసంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు ఇక కాలం చెల్లిందన్నారు. 'ఓసీడీ అనేది ఓ వ్యాధి.. గొడ్డలి పార్టీకి ఇప్పుడు సీసీడీ వ్యాధి సోకింది. క్రెడిట్ చోరీతో గొడ్డలి పార్టీ అనారోగ్యానికి గురైంది. వీళ్లని ఇలాగే వదిలేస్తే.. దేశానికి స్వాతంత్ర్యం కూడా తామే తెచ్చామని చెబుతారు. ఆపరేషన్ సిందూర్‌కు డ్రోన్లు కూడా ఇచ్చామని గొడ్డలి పార్టీ చెప్పేలా ఉంది. ఫేక్ ప్రచారంతో మనకే అనుమానం వచ్చేలా చేయడంలో గొడ్డలి పార్టీ ముందుంటుందని అంటూ సీఎం చంద్రబాబు వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# తిరుపతికి తగ్గిన విమాన ప్రయాణాలు

**విమాన ధరలతో ప్రయాణజకులక వెనకడుగు**

**భక్తులు తగ్గడంతో శ్రీవాణి టిక్కెట్లపై ప్రభావం**

**తిరుపతి,**

విమాన ప్రయాణ ధరలు తిరులమ భక్తులపై పడింది. గల్ఫ్ యుద్ధంతో భారీగా పెరిగిన విమాన ధరల కారణంగా తిరుపతికి వచ్చే విమాన ప్రయాణికుల సంఖ్య భారీగా తగ్గింది. దీంతో ఈ ప్రభావం శ్రీవాణి టిక్కెట్లపైనా పడింది. తిరుపతి విమానాశ్రయంలో ఒకటిన్నర నెలలుగా శ్రీవాణి ట్రస్టు దాతలకు జారీ చేసే టికెట్లు మిగిలిపోతున్నాయి. రోజూ 40 శాతానికిపైనే టికెట్లు జారీ చేయకుండానే కౌంటర్‌ను మూసివేయాల్సి వస్తోంది. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం టీటీడీ రోజూ ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా 800, విమానాశ్రయంలో 200 చొప్పున శ్రీవాణి టికెట్లను జారీ చేస్తోంది. ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా ఉదయం తొమ్మిది గంటలకు విడుదల చేసే 800 టికెట్ల కోటా క్షణాల్లో పూర్తవుతుంటే విమానాశ్రయంలో జారీ చేసే 200 టికెట్లలో సగానికిపైగానే మిగిలిపోతున్నాయి. గతంలో రోజూ ఉదయం ఏడు గంటల నుంచి హైదరాబాదు నుంచి తిరుపతికి ఐదు విమాన సర్వీసులు నడిచేవి. ఈక్రమంలో మధ్యాహ్నం 11 గంటలకే 200 టికెట్ల కోటా విక్రయాలు పూర్తయ్యేవి. ఇటీవల యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ ధరలు భారీగా పెరిగాయి. విమాన టికెట్ల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇందులో భాగంగానే ప్రయాణికుల రాకపోకలు చాలావరకు తగ్గిపోయిన క్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చే కొన్ని విమాన సర్వీసులను రద్దు చేశారు. సాధారణంగా శ్రీవాణి టికెట్లు కలిగిన భక్తులకు అదేరోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి దర్శనం కల్పిస్తారు. ఈక్రమంలో రెండు గంటల ముందు అంటే మధ్యాహ్నం రెండు గంటలకు విమానాశ్రయంలోని కౌంటర్‌ను మూసివేస్తున్న క్రమంలో రోజూ 50 నుంచి 100 టికెట్లు మిగిలిపోతున్నాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి 22వ తేదీ వరకు పరిశీలిస్తే 4,400 టికెట్లు అందుబాటులో ఉంచితే 2,980 విక్రయం కాగా, 1420 మిగిలిపోయాయి. తాజాగా మంగళవారం కూడా 90 టికెట్లు విక్రయం కాగా, 110 టికెట్లు మిగిలిపోయాయి. మామూలుగానే శ్రీవాణి టికెట్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఈక్రమంలో మిగిలిన టికెట్లను ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా కేటాయిస్తే మిగిలిన భక్తులు వినియోగించుకుంటారని, లేదా తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు విపరీతమైన ఒత్తిడి నెలకొంటున్న సమయంలో సిఫార్సులపై కేటాయించినా ఈ టికెట్లు వృథా కావనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ముందున్నది మండుటెండల కాలం

**మరింత అప్రమత్తంగా ఉండాల్సిందే**

**హైదరాబాద్,**

రాష్ట్రంలో భానుడు ప్రచండ భానుడిగా మారాడు. ఎండల ధాటికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. బయటకు వస్తే మాడి మసైపోతారా అన్నట్లుగా ఎండలు దంచి కొడుతున్నాయి. మేలో మరింత తీవ్రంగా ఎండలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. రోహిణి కార్తె రాకముందే నిప్పులు కురిపిస్తున్నాడు. అక్కడక్కడా జల్లులు కురుస్తున్నా రాష్ట్రంలో పలుచోట్ల చండప్రచండగా ఎండలు మండుతున్నాయి. దీంతో ఉదయం 9గంటలు దాటిన తర్వాత బయటకు రావాలంటే జనం బెంబేలెత్తి పోతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తీవ్రమైన ఎండలు, వడగాలుల ధాటికి ప్రజలు అల్లాడిపోతున్నారు. దీంతో జనసంచారం లేక రహదారులన్నీ కర్ఫ్యూను తలపిస్తున్నది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత ప్రమాదస్థాయికి చేరినట్టు హెచ్చరించింది. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా మెండోరాలో 46 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా, 12 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని వెల్లడించింది. 2016 ఏప్రిల్ 26న మంచిర్యాల జిల్లా దండేపల్లిలో నమోదైన 48.8 డిగ్రీల తర్వాత ఈ నెలలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత అని పేర్కొన్నది. దీంతో ఆదిలాబాద్, నిర్మల్, పెద్దపల్లి, జగిత్యాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, నల్లగొండ, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. వచ్చే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నదని వివరించింది. ప్రజలకు బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రతలు తీసుకోవాలని కోరింది. ఇదిలా ఉండగా, బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కరిసే అవకాశం ఉన్నదని తెలిపింది. ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో ఢిల్లీతో సహా 21 రాష్ట్రాలకు జాతీయ మానవ హకుల కమిషన్ పలు కీలక సూచనలు చేసింది. వృద్ధులు, గర్భిణులు, పిల్లలతోపాటు ఉపాధిహామీ కూలీలపై ఈ ఎండల ప్రభావం అధికంగా ఉంటుందని హెచ్చరించింది. అలాంటి వారి రక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరింది. 2019 నుంచి 2023 మధ్య కాలంలో వడదెబ్బ వల్ల 3,712 మంది మరణించినట్టు గుర్తుచేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే హీట్ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసి, బలహీనవర్గాలకు మంచినీరు, ఆశ్రయం, వైద్య సహాయం అందించాలని సూచించింది.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# కరువును నుండి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడే మేడిగడ్డ పై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలి -బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి



కరువును నుండి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడే మేడిగడ్డ పై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలని మాజీ మంత్రి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్‌రెడ్డి డిమాండు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మటి హెట్టి వద్ద నీటి లభ్యత లేకనే గత సీఎం కేసీఆర్ కాళేశ్వరం వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని... రెండు పిల్లర్లు కుంగితే మరమ్మతు చేపట్టకుండా కేసీఆర్‌ను దోషిగా చూపారని జీవన్‌రెడ్డి మండిపడ్డారు...ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ల లో మేడిగడ్డ మరమ్మతుకు చర్యలు చేపట్టలేదని..ఇప్పటి వరకు కనీసం మట్టీ పరీక్షా కూడా చేపట్టలేదన్నారు. ప్రభుత్వం తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం.. కాలువల రీ డిజైన్ కేవలం 10 వేల కోట్లతో చేపట్టే అవకాశం ఉందన్నారు....రెండున్నరేళ్ల ప్రభుత్వ వైఫల్యం..తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం జాప్యాన్ని ప్రజలు గమస్తున్నారన్నారని అన్నారు ...కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వర ప్రదాయిని గా మారిందని అన్నారు కేసీఆర్ ను దోషిగా నిలపాలని ఉద్దేశంతో మరమతు చేపట్టకుండా జాప్యం చేస్తున్నారని. రేవంత్ రెడ్డి కొత్త కుట్ర తెర పైకి తీసుకు వస్తున్నారని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఛైర్పర్సన్ దావా వసంత, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, ఆయిల్నేని సాగర్ రావు గాజుల రాజేందర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మే 1వ తేదీన జిల్లాలో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో మే 1వ తేదీ ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న వేడుకలకు కార్మికులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మే 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు జిల్లాలోని మండలాలలో జరిగే వివిధ కార్యక్రమాలను ప్రజలు, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల 1, తిమ్మాపూర్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని, కొనుగోలు కేంద్రం, మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని, ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా



పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకుల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ల్యాబ్, వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనుల వివరాలు తెలుసుకొని త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



తెలిపారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల సాయికుంట ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ నర్సింగ్



కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.



అధికారులు గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63, 163 జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేసి లక్ష్యాలను సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని వేమనపల్లి మండలం నీల్వాయి, సంపుట, నగరం, బుయ్యారం గ్రామాలలో పర్యటించి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రధానమంత్రి అజయ్ పథకంతో పాటు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నీల్వాయి





గ్రామంలో నిర్వహించిన జనగణన శిక్షణ తరగతులకు హాజరై, సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. జనగణన ప్రక్రియను ఖచ్చితంగా, పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. సుంపుటం గ్రామపంచాయతీని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు అటవీ శాఖ అధికారుల వల్ల నిలిచిపోయిన అంశంపై విచారణ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అటవీ శాఖ అధికారి (ఎఫ్ఆర్ఓ), తహశీల్దార్‌తో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నగరం గ్రామపంచాయతీ నూతన కార్యాలయ భవనాన్ని సందర్శించి, పెన్షన్ లబ్ధిదారులు, బిపిఓ, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి గ్రామంలోని సంక్షేమ పథకాల అమలు పరిస్థితిని సమీక్షించారు. బుయ్యారం గ్రామపంచాయతీని సందర్శించి ఎస్‌సి కాలనీలో పిఎం అజయ్ పథకం క్రింద చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న ప్రయోజనాల వివరాలు తెలుసుకున్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకుని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, రాయితీలు, ఇతర అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, త్రాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పిఎం అజయ్ పథకం కింద గుర్తించిన అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో డివిజనల్ పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణన ప్రక్రియ ద్వారా జనగణన వేగవంతం.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జనగణన-2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ ద్వారా కార్యక్రమం వేగవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బెపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జన గణనను 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, 2వ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం



జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన ద్వారా జనగణన ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో ఫ్త్రజూం://ంఎ.ఎవఅంబం.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నెంబర్ వినియోగించాలని, ఇండ్ల గణనకు సంబంధించి 33 ప్రశ్నలకు



సమాధానాలు ఇచ్చి రివ్యూ ద్వారా పరిశీలించుకోవాలని తెలిపారు. మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన అధికారులు కార్యక్రమంలో భాగంగా ఇంటికి వచ్చినప్పుడు ఈ నెంబర్ ను అందించాలని తెలిపారు. ఆ సమయంలో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే ఎన్యుమరేటర్ ద్వారా సవరించుకోవచ్చని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో తమకు కేటాయించిన బ్లాక్ లలోని ఇండ్లను సందర్శించేలా కార్యచరణ రూపొందించుకోవాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. అంతకుముందు హాజీపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి సుమన్ తో కలిసి సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణుల ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగే విధంగా ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ ఎగ్జిబిషన్ పరిశీలించిన.... - మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్.....

బాలల సంరక్షణ పై మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా కేంద్రంలో ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సమర్థవంతంగా అమలు బాలల సంరక్షణ ఎగ్జిబిషన్ పరిశీలించిన మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బాలల సంరక్షణపై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ను సంబంధిత సంక్షేమ అధికారి హేమ భార్గవి తో కలిసి మహిళా, శిశు వల్లేటి ప్రేమ్ చంద్ పరిశీలించారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,